సూర్య
నేటి దినపత్రిక
18వ వసంతంలోకి..
ఎన్టీఆర్ - కృష్ణా
బుధవారం 25 సెప్టెంబర్ 2024
పేజీలు 8

నగర అందాన్ని మరింత పెంచేందుకు..

## కెనాల్ బండ్ బ్యూటిఫికేషన్



కాలుష్యం తగ్గించే దిశగా ఎస్టీపీల అప్గ్రేడేషన్
వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాలు 2

# ఆక్వా కల్చర్ అభివృద్ధికి

## అన్ని విధాల తగిన చర్యలు తీసుకోవాలి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లాలో ఆక్వా కల్చర్ అభివృద్ధికి అన్ని విధాల తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. మంగళవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ నగరంలోని తన ఛాంబర్లో మత్స్యశాఖ అధికారులు, ఆక్వా రైతులతో సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా రైతు సేవా కేంద్రాల్లో ఆక్వా రైతులకు గ్రామ సభలు నిర్వహించి నిషేధించిన యాంటీబయాటిక్స్ ● 2లో..



25న బాధితుల ఖాతాల్లో..

## నష్టపరిహారం జమ

- ముంపు ప్రభావిత ప్రాంతాల్లో అత్యంత పారదర్శకంగా నష్ట గణనను పూర్తిచేశాం
- 179సచివాలయాల పరిధిలో ఎన్యూమరేషన్ పూర్తిచేసి, ప్రభుత్వానికి నివేదిక సమర్పించాం
- జాబితాలో చేర్చాలంటూ 38వ వార్డు నివాసితుల నుంచి విజ్ఞప్తులు
- 38వ వార్డు ఎన్యూమరేషన్ పరిధిలో లేనందునే సర్వే నిర్వహించలేదు
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.సృజన

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** ముంపు ప్రభావిత 179 సచివాలయాల పరిధిలో అత్యంత పారదర్శకంగా నష్ట గణన ప్రక్రియను పూర్తిచేసి, రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించినట్లు జిల్లా కలెక్టర్ డా. జి.సృజన మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 25న బాధితుల ఖాతాల్లో డీబీటీ విధానం ద్వారా నేరుగా పరిహారం మొత్తాన్ని జమచేయనున్నట్లు వెల్లడించారు. ఏ ఒక్క బాధిత కుటుంబం ఎన్యూమరేట్ కాకుండా ఉండకూడదనే గౌరవ ముఖ్యమంత్రి మార్గదర్శకాలకు అనుగుణంగా పలు అవకాశాలు కల్పించడం జరిగిందని, అర్హుల జాబితాలను సచివాలయాల్లోనూ ప్రదర్శించినట్లు తెలిపారు. వివిధ కారణాల వల్ల ఎన్యూమరేషన్ సమయంలో ఇళ్లవద్ద లేని వారిని కూడా ప్రత్యేక బృందాలతో ఆది, సోమవారం ప్రత్యేకంగా నమోదు చేసినట్లు వివరించారు. అయితే 38వ వార్డు నివాసితులు కొందరు తమను కూడా ముంపు బాధితుల జాబితాలో చేర్చాలంటూ విజ్ఞప్తి చేస్తున్నారని.. ఈ వార్డు ఎన్యూమరేషన్ పరిధిలోకి రాదని.. అందువల్లే సర్వే నిర్వహించలేదని వివరించారు. ప్రత్యేక బృందాలను పంపించడం జరిగిందని,
ఈ బృందాల మిగతా 2లో

వైసీపీ ప్రభుత్వంపై

## ప్రజలు తిరుగుబాటు

నడుపూరు సభలో స్పష్టం చేసిన ఎమ్మెల్యే కాగిత, బూరగడ్డ



**పెడన మేజర్ న్యూస్:** గడచిన అసెంబ్లీ ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వం పై ప్రజలు తిరుగుబాటు చేసినట్టుగానే భావిస్తున్నామని శాసన సభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ మాజీ శాసనసభ్యులు బూరగడ్డ వేదవ్యాస్ అన్నారు. ఈ మేరకు మండల పరిధిలో గల నడుపూరు గ్రామ సచివాలయం వద్ద మంగళవారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో వారు మాట్లాడుతూ గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మీద నిప్పులు చెరిగారు. రైతులకు తీవ్ర అన్యాయం 2



హిందూ దేవాలయాల పవిత్రతను

## కాపాడండి

మచిలీపట్నం పార్లమెంట్ సభ్యుడు వల్లభనేని బాలశౌరి

**పామర్రు సెప్టెంబర్ 24 మేజర్ న్యూస్ :** హిందువులు ఎంత పవిత్రంగా భావించే తిరుమల ప్రసాదంలో నాణ్యత లోపించడంపై పామర్రు నియోజకవర్గం పరిధిలోని పమిడిముక్కల మండలం మంటాడలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మండల జనసేన అధ్యక్షుడు సనక కిరణ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక పూజలు, ప్రాయచిత్త హోమం కార్యక్రమంలో మచిలీపట్నం పార్లమెంట్ సభ్యుడు వల్లభనేని బాలశౌరి, స్థానిక శాసనసభ్యుడు

మిగతా 2లో

(మొదటిపేజీ తరువాయి)



## నగర అందాన్ని మరింత పెంచేందుకు కెనాల్ బండ్ బ్యూటిఫికేషన్

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** నగర అందాన్ని మరింత పెంచేందుకు కెనాల్ బండ్ల వద్ద గ్రీనరీతో బ్యూటిఫికేషన్ చేయడమే కాకుండా కాలుష్యాన్ని తగ్గించే దిశగా ఎస్టీపీలలో అప్గ్రేడేషన్ పనులు చేపట్టాలని త్వరితగతిన పూర్తి చేయాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర మంగళవారం ఉదయం తన పర్యటనలో భాగంగా రామలింగేశ్వర నగర్, సింగ్ నగర్, జక్కంపూడి కాలనీ యస్.టీ.పి, బందర్ కెనాల్ బండ్, పి సి ఆర్ జంక్షన్ ప్రాంతాలు పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ మాట్లాడుతూ విజయవాడ నగర పరిధిలో జరుగుతున్న, జరగవలసిన అభివృద్ధి పనులను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా యూనిడో ప్రాజెక్ట్ ద్వారా సివేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్లను మరింత అభివృద్ధి చేస్తూ కాలుష్యాన్ని తగ్గించే విధంగా విజయవాడ నగరపాలక సంస్థ ముందుకు అడుగు వేస్తుందని, నగరంలో ఏడు ఎస్టిపిలు ఉన్నప్పటికీ, నూతన ఎస్ టి పి ను ఆటోనగర్ వద్ద నిర్మించబోతున్నట్లు తెలిపారు. నగర పరిధిలో ప్రజల నుండి వస్తున్న వాడుక నీటిలో కాలుష్యాన్ని మరింత తగ్గించే విధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని అందులో భాగంగానే రామలింగేశ్వర నగర్, సింగ్ నగర్, జక్కంపూడి, సివేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్లలో అడిషనల్ ఏరీయేషన్ ట్యాంకులను నిర్మిస్తున్నట్లు తెలిపారు. నగరాన్ని కెనాల్ బండ్ బ్యూటిఫికేషన్ ప్రాజెక్టను చేపడుతున్నట్లు తెలిపారు, బందర్ కెనాల్ ఏలూరు కెనాల్ లో ఉన్న కెనాల్ బండ్లను పచ్చదనంతో మొక్కలతో నింపటమే కాకుండా వాకింగ్ ట్రాక్, ప్లే ఎక్విప్మెంట్, జిమ్ తో మరింత ఆహ్లాదకరమైన వాతావరణాన్ని నెలకొల్పేటట్టు ప్రణాళికలు సిద్ధం చేయడమే కాకుండా త్వరితగతిన చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఈ పర్యటనలో విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్రతోపాటు అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్) కే వి సత్యవతి, సూపరిండెంటింగ్ ఇంజనీర్ (ప్రాజెక్ట్స్) రామ్మోహన్రావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఏ ఎస్ ఎన్ ప్రసాద్, వి శ్రీనివాస్, ఇతర ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వంపై ప్రజలు తిరుగుబాటు



చేసే ల్యాండ్ టైటిలింగ్ విధానం ప్రవేశ పెట్టడం ద్వారా జగన్ ఘోరమైన తప్పిదం చేసారని అన్నారు. పాస్ పుస్తకాల మీద జగన్మోహన్ రెడ్డి ఫోటోలను వేయించుకోవడం కూడా అంతే తప్పన్నారు. ప్రజల సొంత ఆస్తి మీద ఆయన బొమ్మలేంటి అని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే వాటిని రద్దు చేయడం జరిగిందని గుర్తు చేశారు. చంద్రబాబు నాయుడు వల్లే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని కృష్ణప్రసాద్ అన్నారు. చంద్రబాబు నాయుడు స్టేట్స్ మెన్ అని వ్యాస్ కితాబు ఇచ్చారు. జాతీయ ఉపాధి హామీ పథకం నిధులు 11 లక్షల రూపాయలతో నిర్మించనున్న రహదారి పనులకు నాయకులు శంకుస్థాపన చేశారు. నేతలను శాలువాలతో స్థానిక నాయకులు ఘనంగా సత్కరించారు. గ్రామస్తులు వివిధ సమస్యలను శాసనసభ్యుని దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి బూరగడ్డ కిషన్ తేజ, జడ్పిటిసి అర్జ వెంకట నగేష్,మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గుడిసెవ రామారావు,మండల టిడిపి అధ్యక్షుడు శలపాటిప్రసాద్,ప్రధాన కార్యదర్శి శీరం ప్రసాద్, జనసేన కౌన్సిలర్ మట్టా నాగ పావని, నడుపూరు టిడిపి నాయకులు పరసా వెంకటేశ్వరావు (చిన్నా),కన్నెపోటి సాయికిరణ్, సర్పంచ్ చీర్లఅనూష కృష్ణంరాజు, నడుపూరు మాజీ సర్పంచ్ లు వేణు రాజనాల గౌతమ్మోహన్ రావు,మండల జనసేన అధ్యక్షుడు ఊచా వెంకయ్య,ఉపాధ్యక్షుడు చీర్ల నవీన్ కృష్ణ, నందమూరు మాజీ సర్పంచ్ పరసా రాంబాబు, చెన్నూరు కూటమి నాయకులు పంద్రాజు లక్ష్మణ, పంద్రాజు హరిబాబు, యర్రం శెట్టి దేవేంద్రప్రసాద్, నందిగామ ఉపసర్పంచ్ కాగిత లక్ష్మీ నాగేశ్వరావు, పామర్తి వెంకటేశ్వరావు, యరగాని వీరరాఘవులు, క్రోవి వాయునందనరావు, సమ్మెట రాంబాబు, కాగిత రవి,అనగాని అంకాలరావు,ఎంపీడీవో రెడ్డయ్య,ఈఓఆర్డి జయరాముడు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆక్వా కల్చర్ అభివృద్ధికి అన్ని విధాల తగిన చర్యలు తీసుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)



జాబితా తెలియజేసి వాటిని వాడకూడదని చైతన్య పరచాలన్నారు. ఇందుకోసం గ్రామాల వారీగా షెడ్యూల్ తయారు చేయాలన్నారు. జిల్లాలోని అన్ని ఆక్వా, కోళ్ల దాణ దుకాణాలు, మత్స్యశాఖ కార్యాలయాల్లో అన్ని సచివాలయాల్లో రైతు సేవా కేంద్రాలలో నిషేధించిన యాంటీబయాటిక్స్ జాబితాను పెద్ద అక్షరాలలో బాగా కనిపించే విధంగా ప్రదర్శించేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయం జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారికి కూడా తెలియజేయాలన్నారు ఆక్వా రైతులు వారు కొనుగోలు చేసిన దాణా కు సంబంధించిన బిల్లులను సంబంధిత దుకాణాల నుండి తప్పనిసరిగా తీసుకొని భద్రపరుచుకోవాలన్నారు. మత్స్యశాఖ అభివృద్ధి అధికారులు ఎఫ్ డి ఓ లు వారి పరిధిలో ఆక్వారైతులతో క్లస్టర్లు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో అక్టోబర్ మాసంతానికి 13,586.78ఎకరాల లక్ష్యం కాగా ఇప్పటివరకు 11216.48 ఎకరాలను ఏపీ సదా (ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆక్వా కల్చర్ డెవలప్మెంట్ అథారిటీ) చట్టం 2020 ప్రకారం రిజిస్ట్రేషన్లు చేయగా మిగిలిన లక్ష్యాన్ని కూడా సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఆక్వా జోన్లకు సంబంధించి వేరుగా సమావేశం నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో జిల్లా మత్స్యశాఖ అధికారి చంద్రశేఖర్, ఏడీలు నాగబాబు, ప్రతిభ, రమేష్, ఎఫ్ డి ఓ లు అంజలి, మంజూష, సత్యనారాయణ, స్వామి శేఖర్, పలువురు ఆక్వా రైతులు, హ్యాచరీ యజమానులు ఆక్వా దుకాణాల యజమానులు పాల్గొన్నారు.

## 25న బాధితుల ఖాతాల్లో నష్టపరిహారం జమ

(మొదటిపేజీ తరువాయి)

విచారణలో 38వ వార్డు నివాసితులు అర్హులు కాదని గుర్తించినట్లు కలెక్టర్ సృజన స్పష్టం చేశారు.

**ప్రతి ఒక్కరికీ న్యాయం:** ముంపు ప్రాంతాల్లో కుటుంబాలకు జరిగిన నష్టాన్ని 1500 బృందాలతో అంచనా వేయడం జరిగిందని.. ఐఏఎస్ అధికారుల ప్రత్యక్ష పర్యవేక్షణలో ఎన్యూమరేషన్ ప్రక్రియ అత్యంత పారదర్శ కంగా, జవాబుదారీతనముతో జరిగిందని జిల్లా కలెక్టర్ డా. సృజన తెలిపారు. ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఉండేందుకు జిల్లా స్థాయి అధికారులతో రీ వెరిఫికేషన్ ప్రక్రియను కూడా నిర్వహించడం జరిగిందన్నారు. ఏ ఒక్క బాధిత కుటుంబం ఎన్యూమరేట్ కాకుండా మిగిలిపోకూడదనే ఉద్దేశంతో మీడియా ద్వారా కూడా సమాచారం ఇచ్చి ఆది, సోమవారం రెండు రోజులపాటు అధికారులు క్షేత్రస్థాయిలోనే ఉండి మిగిలిపోయిన కుటుంబాలను కూడా జాబితాలో చేసినట్లు వివరించారు. ఈ విధంగా ప్రతి బాధిత కుటుంబానికి కలిగిన నష్టాన్ని నమోదు చేయడం జరిగిందన్నారు. ఇంత చేసినప్పటికీ ఇంకా ఎవరైనా అర్హులు ఉంటే వారి దరఖాస్తులను కూడా పరిశీలించి ప్రతి ఒక్కరికి న్యాయం చేయడం జరుగుతుందని గౌరవ ముఖ్యమంత్రి భరోసా కల్పించారని.. ఎవరూ ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరమే లేదని కలెక్టర్ సృజన స్పష్టం చేశారు.



## హిందూ దేవాలయాల పవిత్రతను కాపాడండి

(మొదటిపేజీ తరువాయి)

వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రుత్వికులు ప్రత్యేక పూజలు నిర్వహించి శాంతి హోమం చేశారు. ఈ ప్రత్యేక పూజా కార్యక్రమంలో జనసేన పామర్రు నియోజకవర్గ ఇన్చార్జ్ తాడిశెట్టి నరేష్ పమిడిముక్కల మండలం కన్వీనర్ సనక కిరణ్ పాల్గొన్నారు. అనంతరం ఎంపీ బాలశౌరి, ఎమ్మెల్యే కుమార్ రాజాలు ఈ కార్యక్రమంలో పాల్గొని శాంతి హోమం నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి ఆర్. మాధవిలత ఆలయ మర్యాదలతో వీరికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంపీ బాలశౌరి స్థానిక విలేకరులతో మాట్లాడుతూ హిందువులకు పుణ్యక్షేత్రమైన తిరుమలలో ప్రసాదం తయారీలో అపవిత్రత చోటుచేసుకుందని దీని నిరసిస్తూ తమ పార్టీ అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ 11 రోజులు దీక్షను చేపట్టారన్నారు. దీనిలో భాగంగా ఆయన ఈరోజు విజయవాడలోని కనకదుర్గ దేవాలయంలో ఆలయాన్ని శుభ్రపరిచి, అమ్మవారిని దర్శించుకున్నట్లు చెప్పారు. అలాగే ప్రజలు కూడా తమ తమ పరిధిలోని ఆలయాలను శుభ్రపరిచి దైవదర్శనాలు చేసుకోవాలని ఎంపీ కోరారు. ఎమ్మెల్యే కుమార్ రాజా మాట్లాడుతూ కలియుగ దైవమైన వెంకటేశ్వర్లు ప్రసాదాల తయారీలో అవకతవకలు చోటు చేసుకోవడం విచారకరమన్నారు. దీనిని నిరసిస్తూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రాయచిత్త దీక్ష తీసుకోవడం అభినందనీయమన్నారు. తిరుమల ప్రసాదం అపవిత్రం కావడానికి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తప్పు చేసిన వారిని ఆ స్వామివారే రానున్న కాలంలో దండించి తీరుతారని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పామర్రు నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన తెలుగుదేశం, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలను ఆకస్మిక తనిఖీలు చేపట్టండి



**కృత్తివెన్ను సెప్టెంబర్ 24 మేజర్ న్యూస్ :** అంగన్వాడి కేంద్రాలను ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని పిల్లలకు అందించే ఆహారాన్ని నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా చూడాలని ఎంపీపీ కూనసాని గరుడ ప్రసాద్ సూపర్వైజర్ శ్యామల దేవికి సూచించారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ కూనసాని గరుడ ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భముగా ఎంపీపీ మాట్లాడుతూ మండలంలో సర్పంచులు ఎంపీటీసీలు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించే విధంగా కృషి చేయాలని కోరారు. గ్రామంలో త్రాగునీరు, విద్యుత్, పరిశుభ్రత తదితర అంశాలపై ప్రత్యేక శ్రద్ధ నిలపాలని అధికారులకు సూచించారు. గ్రామాలలో ప్రస్తుతం జ్వరాలు అధికంగా ఉన్నాయని వైద్య సిబ్బంది ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు మందులను అందించాలన్నారు. జడ్పిటిసి మైల రత్నకుమారి మాట్లాడుతూ విద్యాశాఖ అధికారులు పాఠశాలలను అంగన్వాడి అధికారులు అంగన్వాడి కేంద్రాలను ఆకస్మిక తనిఖీలు చేపట్టి మధ్యాహ్నం భోజనం నాణ్యత, విద్యార్థుల బోధన ఉపాధ్యాయుల సమయపాలన తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించాలని కోరారు. తొలుత మండల పరిషత్ కార్యాలయం ముందు రెండు దుకాణ సముదాయాలను 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి సుమారు రూ.12 లక్షల రూపాయలతో నిర్మించడం జరిగింది. వాటిని ఎంపీపీ, జడ్పిటిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో మాసూదన్ రావు, తహసిల్దార్ కే ఎల్ జి సోమేశ్వరరావు, ఉప ఎంపీపీలు రేవు సత్యనారాయణ,గూట్ల శిరీష సర్పంచులు, ఎంపీటీసీలు ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మొట్టమొదటి ఇంటెలిజెంట్ సీయూవీ, ఎంజీవిండ్సర్ రూ.13,49,800

## అక్టోబర్ 3 నుండి బుకింగ్‌లు ప్రారంభం





**విజయవాడ, సెప్టెంబర్ 24, మేజర్ న్యూస్ :** జేఎస్ డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియా ఇటీవల విడుదల చేసిన ఎంజీ విండ్సర్ ధరలను రూ.13,49,800 (ఎక్స్-షోరూమ్) వద్ద ప్రకటించింది. భారతదేశపు 1వ ఇంటెలిజెంట్ సీయూవీ సెడాన్ సౌలభ్యాన్ని, ఎస్ యూవీ యొక్క విస్తీర్ణాన్ని మిళితం చేసి వినియోగదారులకు విలాసవంతమైన బిజినెస్-క్లాస్ అనుభవాన్ని అందిస్తుంది. సీయూవీ అత్యాధునిక ఏరోడైనమిక్ డిజైన్, విశాలమైన, విలాసవంతమైన ఇంటీరియర్స్, భరోసాతో కూడిన భద్రత, స్మార్ట్ కనెక్టివిటీ, డ్రైవింగ్ సౌకర్యం, అనేక హైటెక్ ఫీచర్లను కలిగివుంది. అదనంగా, మొదటి యజమానికి బ్యాటరీపై జీవితకాల వారంటీ, మూడు సంవత్సరాల తర్వాత 60% బైబ్యాక్ హామీ, ఎంజీ యాప్ ద్వారా ఈహబ్ ని ఉపయోగించి పబ్లిక్ ఛార్జర్‌లలో ఒక సంవత్సరం ఉచిత ఛార్జింగ్ వంటి వివిధ ఆఫర్ల ద్వారా కస్టమర్‌లకు పూర్తి మనశ్శాంతికి హామీ ఇస్తున్నారు. విండ్సర్ నాలుగు రంగుల ఎంపికలు: స్టార్‌బర్స్ట్ బ్లాక్, పర్ల్ వైట్, క్లే బీజ్, టర్కోయిస్ గ్రీన్ లలో అందుబాటులో ఉంటుంది. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మిస్టర్ సతీందర్ సింగ్ బజ్వా, చీఫ్ కమర్షియల్ ఆఫీసర్, జేఎస్ డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియా ఇలా అన్నారు, "ఎంజీ విండ్సర్ దాని ఆకర్షణీయమైన ప్యాకేజింగ్, ధర ద్వారా ప్రజలను ఎలక్ట్రిక్ వాహనాల జీవనశైలికి మారేలా ప్రోత్సహిస్తుంది. ఇది ఎలక్ట్రిక్ కార్లను కొనుగోలు చేయడానికి మరింత మంది వినియోగదారులను ప్రోత్సహించడం ద్వారా పర్యావరణ అనుకూల భవిష్యత్తుకు మారడాన్ని వేగవంతం చేస్తుందనడంలో మాకు ఎటువంటి సందేహం లేదు." విండ్సర్ ఒక అత్యుత్తమమైన ఏరోగ్లైడ్ డిజైన్ లాంగ్వేజ్‌ను కలిగి ఉంది, ఇది ఫ్యూచరిస్టిక్, సాంప్రదాయ నమూనా భావనను అధిగమిస్తూ, ఇంటీరియర్‌లను విశాలమైన ఏరో లాంజ్ సీట్‌లతో విలాసవంతంగా, విశాలంగా రూపొందించింది, వీటిని 1350 వరకు వాలుగా ఉంచవచ్చు, విశాలమైన ఇన్ఫినిటీ వ్యూ గ్లాస్ రూఫ్‌తో పాటు బిజినెస్ క్లాస్ అనుభవాన్ని జోడిస్తుంది.

సెంటర్ కన్సోల్‌లోని భారీ 15.6" గ్రాండ్‌వ్యూ టచ్ డిస్‌ప్లే స్మార్ట్ కనెక్టివిటీ ఫీచర్‌లు, లీనమయ్యే వినోదాన్ని అందిస్తుంది. ఎంజీ విండ్సర్ 38 కేడబ్ల్యూహెచ్ లియాన్ బ్యాటరీ ప్యాక్‌తో వస్తుంది, ఇది ఐపీ67 సర్టిఫికేట్ పొందింది, నాలుగు డ్రైవింగ్ మోడ్‌ల (ఈకో ప్లస్, ఈకో, నార్మల్, స్పోర్ట్) ద్వారా 100కి.డబ్ల్యూ (136పీఎస్) పవర్, 200ఎన్ఎం టార్క్ యొక్క అద్భుతమైన పనితీరుతో, ఒకే ఛార్జ్‌పై ఏఆర్ఏఐ ధృవీకరించబడిన పరిధి 332 కి.మీ. ని అందిస్తుంది.

## 'న్యూ న్యూ యు' క్యాంపెయిన్‌ని మొదలుపెట్టిన మ్యాక్స్ ఫ్యాషన్




**విజయవాడ మేజర్ న్యూస్ :** దుబాయ్‌కు చెందిన ల్యాండ్ మార్క్ గ్రూప్ సంస్థ యొక్క ఫ్యాషన్ బ్రాండ్ మాక్స్ ఫ్యాషన్ ఇప్పుడు 'న్యూ న్యూ యు' పేరుతో సరికొత్త ప్రచారాన్ని మొదలుపె ట్టిందని మ్యాక్స్ ఫ్యాషన్ మార్కెటింగ్ హెడ్ పల్లివి పాండే, రీజనల్ హెడ్ సుమిత్ చందనా తెలిపారు. ప్రఖ్యాత నటి, స్టైల్ ఐకాన్ కల్కి కేక్లాతో ప్రత్యేక సహకారంతో మ్యాక్స్ ఫ్యాషన్ బ్రాండ్ సరికొత్త అధ్యాయంలోకి అడుగు పెట్టడా నికి సిద్ధమైందన్నారు. వర్క్ వేర్, క్యాజువల్ అవుట్‌ఫిట్‌లు, ఫ్యూజన్ ఫెస్టివ్ వేర్ లేదా హై-గ్లామ్ అకేషన్ వేర్) కోసం సరికొత్త ఆవిష్కరణలను సిద్ధం చేశామన్నారు. ఈ ప్రచారంలో ప్రధానంగా ఈ సీజన్‌కు అద్భుతంగా నప్పే స్టైల్ ని హైలెట్ చేసామని, ఈ స్టైలిష్ కలెక్షన్ ను వినియోగదారుల దగ్గరకు తీసుకెళ్లగలిగే అసాధారణ, స్టైల్ ఐకాన్ కోసం కల్కి కేక్లాతో తీసుకున్నామ న్నారు. ఈ సరికొత్త 'న్యూ న్యూ యు' కలెక్షన్ తో, మ్యాక్స్ ఫ్యాషన్... వెస్ట్రన్, ఫెస్టివల్ యొక్క లేటెస్ట్ స్టైల్స్ అందుబాటులో ఉంటాయన్నారు. దేశవ్యాప్తంగా 210కి పైగా నగరాల్లోని 520కి పైగా ఉండేస్టోర్‌లు, ఆన్‌లైన్‌లో డబ్ల్యు డబ్ల్యూ డబ్ల్యూ డాట్ మ్యాక్స్ ఫ్యాషన్ డాట్ ఇన్‌లో వినియోగదారులకు అందుబాటులో ఉంటాయన్నారు.



## సంక్షేమం, అభివృద్దే, కూటమి ప్రభుత్వం లక్ష్యం

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నం మండలం బొర్రపోతుపాలెం, బుద్ధాలపాలెం పంచాయతీలల్లో జరిగిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నా కృష్ణా జిల్లా తెలుగురైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు కుంచె నాని, క్లస్టర్ ఇంచార్జి తలారి సోమశేఖర్... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు అయినా సందర్బంగా ఇది మంచి ప్రభుత్వం.అనే కార్యక్రమం ద్వారా నాయకులు, అధికారులు ప్రజల వద్దకి వెళ్లి కలిసి కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయినా తర్వాత జరుగుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించడంతో పాటు వారి సమస్యలను కూడా తెలుసుకుంటున్నామన్నారు. ఈ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు కరపత్రాలు ద్వారా వివరించారు. ఈ.కార్యక్రమంలో నాయకులు కొనకళ్ళ నాగరాజు, సిరివెళ్ళ సాంబయ్య, సుబ్బారెడ్డి,కాగిత శ్రీరామ్,కొక్కు రామాంజనేయులు, కే పి రామస్వామి, వన్నెం సునీల్,మీనవల్లి నాగేశ్వరావు, నాగేంద్రం, లక్ష్మణరావు, సచివాలయల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నామ్‌టెక్ విద్యార్థులకు వరల్డ్ స్కిల్స్ పోటీల్లో కాంస్య పతకం

NAM:TECH
New Age Makers' Institute of Technology



**విజయవాడ మేజర్ న్యూస్ :** ప్రతిష్ఠాత్మక వరల్డ్ స్కిల్స్ కాంపిటీషన్ 2024లో ఇండస్ట్రీ 4.0 విభాగంలో నామ్‌టెక్ (న్యూ ఏజ్ మేకర్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ) విద్యార్థులు కాంస్య పతకాన్ని గెలుచుకున్నారు. ఫస్ట్ బ్యాచ్‌కు చెందిన మెకానికల్ ఇంజనీర్లు సత్యజిత్ బాలకృష్ణన్, ధ్రుమిల్‌కుమార్ ధీరేంద్రకుమార్ గాంధీ ఈ ఘనత సాధించారు. ఈ పోటీలు ఫ్రాన్స్‌లోని లియన్లో సెప్టెంబర్ 10 నుంచి 15వ తేదీ వరకు జరిగాయి. వరల్డ్ స్కిల్స్ పోటీలను ఒలింపిక్స్ ఆఫ్ స్కిల్స్ అని పిలుస్తారు. ఈ ఏడాది జరిగిన పోటీలలో 89 దేశాలకు చెందిన యువ నిపుణులు ఐదు రోజుల పాటు వివిధ విభాగాల్లో పోటీ పడ్డారు. నామ్‌టెక్ తొలి ఇంటర్నేషనల్ ప్రొఫెషనల్ మాస్టర్స్ ప్రోగ్రామ్ (ఐపీఎంపీ 2024) కోహోర్ట్ నుంచి బాలకృష్ణన్, గాంధీ ఇద్దరూ వరల్డ్ స్కిల్స్ జాతీయ అధ్యాయమైన ఇండియా స్కిల్స్ పోటీలో ఛాంపియన్‌లుగా భారత దేశానికి ప్రాతినిధ్యం వహించారు. మాన్యుఫ్యాక్చరింగ్ ఎగ్జిక్యూషన్ సిస్టమ్స్ (ఎంఈఎస్), ఆటోమేషన్ (సిమ్యులేషన్, డిజిటల్ ట్విన్), కనెక్టివిటీ (క్లౌడ్ కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ, ఐఓటీ), నైపుణ్యాలను పరీక్షించే ఇండస్ట్రీ 4.0 విభాగంలో గ్లోబల్ స్టేజ్‌లో భారతదేశం మొట్టమొదటి పోడియం ముగింపును సాధించింది.

కేరళలోని త్రిసూర్‌కు చెందిన బాలకృష్ణన్ (24) మెకానికల్ ఇంజినీరింగ్‌లో బీటెక్ పూర్తి చేసి డిజైన్, మ్యానుఫ్యాక్చరింగ్‌లో స్పెషలైజేషన్‌తో నామ్‌టెక్‌లో చేరారు. ఆయన స్మార్ట్ మాన్యుఫ్యాక్చరింగ్‌లో ఇంటర్నేషనల్ ప్రొఫెషనల్ మాస్టర్స్ ప్రోగ్రామ్‌ను అభ్యసించారు. గుజరాత్‌లోని వడోదరలోని శంకరదాకు చెందిన గాంధీ (23) మెకానికల్ ఇంజినీరింగ్‌లో బీటెక్ చదివిన తర్వాత అదే ప్రోగ్రామ్‌లో చేరారు. వరల్డ్ స్కిల్స్‌లో భారతదేశం తరుపున నామ్‌టెక్‌కు ప్రాతినిధ్యం వహించారు. ఈ సందర్భంగా నామ్‌టెక్ డైరెక్టర్ జనరల్ అరుణ్‌కుమార్ పిళ్లై మాట్లాడుతూ విద్యార్థులు సాధించిన ఈ విజయం నామ్‌టెక్ వినూత్న బోధనా విధానాన్ని హైలైట్ చేస్తుందన్నారు. స్మార్ట్ మాన్యుఫ్యాక్చరింగ్‌లో సీనియర్ లెక్చరర్ దిశాంక్ ఉపాధ్యాయ వీరికి శిక్షణ ఇవ్వడంలో కీలక పాత్ర పోషించారన్నారు.

tabreed

## తాజ్ వివాంటాలో 'కూలింగ్ ఇండియాస్ సిటీస్' పై వర్క్‌షాప్ నిర్వహించనున్న తబ్రీద్ ఇండియా

**విజయవాడ, సెప్టెంబర్ 23, మేజర్ న్యూస్ :** తబ్రీడ్ ఇండియా 2024 సెప్టెంబర్ 26న మధ్యాహ్నం ఒంటిగంటకు విజయవాడలోని తాజ్ వివాంటాలో 'కూలింగ్ ఇండియాస్ సిటీస్' అనే కీలక ప్రాంతీయ వర్క్ షాప్ నిర్వహించనుంది. సుస్థిర శీతలీకరణ పరిష్కారాలను అన్వేషించడానికి ప్రభుత్వం, పరిశ్రమ, విద్యారంగం నుండి కీలక భాగస్వాములను ఏకతాటిపైకి తీసుకురావడం, భారతదేశ పట్టణ కేంద్రాలకు పరివర్తన సాంకేతికతగా డిస్ట్రిక్ట్ కూలింగ్ యొక్క సామర్థ్యంపై దృష్టి పెట్టడం ఈ సెషన్ లక్ష్యం. విద్యుత్ మంత్రిత్వ శాఖకు చెందిన బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ (బీఈఈ)తో కలిసి సంయుక్తంగా అమలు చేస్తున్న తబ్రీడ్ ఇండియా, డ్యూయిష్ గెసెల్స్చాఫ్ట్ ఫ్యూర్ ఇంటర్నేషనల్ జుసమ్మెనార్బైయిట్ (జీఐజెడ్) జీఎంబీహెచ్ 'ఎనర్జీ ఎఫిషియెన్సీ కూలింగ్' కార్యక్రమంలో భాగంగా ఈ వర్క్ షాప్ జరగనుంది. ద్వైపాక్షిక మార్పిడిని ప్రోత్సహించడం, జ్ఞానాన్ని పెంపొందించడం, ప్రాజెక్టు అభివృద్ధి కోసం సామర్థ్యాన్ని పెంపొందించడం ఈ వర్క్ షాప్ లక్ష్యాలు.

## బాదం పప్పులతో హృదయాన్ని ఆరోగ్యంగా, సంతోషంగా ఉంచండి



విజయవాడ మేజర్ న్యూస్ : ప్రపంచ హృదయ దినోత్సవాన్ని ప్రతి ఏటా సెప్టెంబర్ 29న జరుపుకుంటారు. ఇటీవలి అధ్యయనంలో 29.4 శాతం స్వీయ నివేదిత హృదయ సంబంధ వ్యాధుల ప్రాబల్యాన్ని వెల్లడించారు. గుండె జబ్బులకు వ్యతిరేకంగా జరిపే పోరాటంలో బాదం ఒక శక్తివంతమైన తోడ్పాటుగా ఉంటుంది. ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు, జింక్, డైటరీ ఫైబర్, మెగ్నీషియం, పొటాషియంతో సహా 15 ముఖ్యమైన పోషకాలతో హృదయానికి ప్రయోజనాన్ని బాదం అందిస్తుంది. చక్కటి సమతుల్య ఆహారంలో కొన్ని బాదం పప్పులను చేర్చడం, గుండెను ఆరోగ్యంగా ఉంచడానికి, కొలెస్ట్రాల్ స్థాయిలను నిర్వహించడానికి ప్రయోజనకరమైన అలవాటుగా చెప్పవచ్చు.

## బోల్డ్ న్యూ ప్రోగ్రాంను ప్రారంభిస్తోన్న కోర్టెవా అగ్రిసైన్స్




**విజయవాడ మేజర్ న్యూస్ :** భారతదేశంలో అగ్రి-వేల్యూ చెయిన్ లో 2030 నాటికి రెండు మిలియన్ల మంది మహిళలకు మద్దతు ఇవ్వడానికి సమగ్రమైన ప్రోగ్రాంను కోర్టెవా అగ్రిసైన్స్ ప్రారంభిస్తోంది. లక్ష్యభరితమైన మద్దతు, సాధనాలు, వ్యవస్థలను కేటాయించడం ద్వారా, కోర్టెవా మహిళలను రైతులు, పరిశోధకులు, ఔత్సాహికులుగా ప్రారంభించే లక్ష్యాన్ని కలిగి ఉంది. ఈ చొరవ వనరులను సమానంగా పొందడం, నిర్ణయాలు చేసే బాధ్యతలను ప్రోత్సహిస్తుంది. ఉత్పాదకతను మెరుగుపరిచే టెక్నిక్స్ ను మెరుగుపరుస్తూ, ఆహార భద్రతను పెంచుతోంది. ఈ ప్రోగ్రాం సంప్రదాయబద్ధమైన కార్పొరేట్ బాధ్యతను అధిగమించింది. లింగ సమానత్వాన్ని సమీకృతం చేసే ఉద్యమాన్ని, సుస్థిరమైన అభివృద్ధి, ఆర్థికాభివృద్ధిని ప్రోత్సహిస్తోంది.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన 46 మంది వ్యక్తులకు జరిమానా

**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ఎన్.టి.ఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజశేఖర బాబు వారి అదేశాల మేరకు నగరంలో వివిధ ప్రదేశాలలో మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ నేపధ్యంలో మంగళవారం 1, 2, 4వ ట్రాఫిక్ పోలీసు వారు మొత్తం 46 కేసులలో మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులను సంబంధిత కోర్ట్ లో ప్రవేశపెట్టగా, న్యాయమూర్తి ఆర్.వి.శర్మ, లెనిన్ బాబు 7 మందికి ఒక్కొక్కరికి రూ.15,000లు, 39 మందికి ఒక్కొక్కరికి రూ.10,000లు చొప్పున జరిమానా విధించారు. ప్రతి రోజు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించి పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేశారు. కాబట్టి వాహన చోదకులు ట్రాఫిక్ నియమ నిబంధనలు, మోటార్ వాహన చట్టాలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణం చేయాలని పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు తెలియజేశారు.



## డైసన్ నుంచి ఆన్‌ట్రాక్ హెడ్‌ఫోన్‌లు

**విజయవాడ మేజర్ న్యూస్ :** భారతదేశంలో తన మొదటి ఆన్‌ట్రాక్ హెడ్‌ఫోన్‌లను డైసన్ ఆవిష్కరించింది. భారతదేశం యొక్క డైసన్ ఆన్‌ట్రాక్ హెడ్‌ఫోన్స్ అంబాసిడర్, మ్యూజిక్ ఐకాన్ బాద్‌షాతో పాటు చీఫ్ ఇంజనీర్ జేక్ డైసన్ న్యూఢిల్లీలో నిర్వహించిన విడుదల కార్యక్రమంలో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఉత్పత్తిని పరిచయం చేశారు. అదనంగా, వారు రాబోయే ఓటీటీ షో 'ఆన్ ట్రాక్ టు స్టార్‌డమ్' ట్రైలర్‌ను ప్రదర్శించారు. ఇది సంగీతాన్ని రూపొందించడంలో బాద్‌షా సృజనాత్మక ప్రక్రియను వీక్షకులకు తెలియజేస్తుంది. రూ.44,900 ధరతో, డైసన్ ఆన్ ట్రాక్ హెడ్‌ఫోన్‌లు భారతదేశంలోని డైసన్ డాట్ కామ్, డైసన్ డెమో స్టోర్‌లలో అందుబాటులో ఉన్నాయి.

### ప్రజలను చైతన్య పరిచేందుకు

## కస్టమ్స్ ఉద్యోగుల స్వచ్ఛత ర్యాలీ



**విజయవాడ, మేజర్ న్యూస్ :** వ్యక్తి స్థాయి నుండి సమాజ స్థాయి వరకు పరిశుభ్రత అనేది ఒక నిరంతర ప్రక్రియగా కొనసాగితే అద్భుతమైన ఫలితాలు వస్తాయని రాష్ట్ర కస్టమ్స్ అడిషనల్ కమిషనర్ కాకరాల ప్రశాంత్ కుమార్ అన్నారు. స్వచ్ఛత హి సేవ పక్షోత్సవంలో భాగంగా విజయవాడలోని కస్టమ్స్ ప్రధాన కార్యాలయ అధికారులు స్వచ్ఛత పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు నగరంలో నడక ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ ప్రారంభోత్సవంలో ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ... స్వేచ్ఛా భారత్ దేశభక్తి స్ఫూర్తితో చేపట్టిందని, ఇది పూర్తిగా రాజకీయాలకు అతీతమైందన్నారు. దేశాన్ని బాగుపరచేందుకు మనసా వాచా కర్మణా అందరూ ఏకమవ్వాల్సిన అవసరం వుందన్నారు. అనంతరం పటమట కోనేరు బసవయ్య చౌదరి జిల్లా పరిషత్ విద్యార్థులను స్వచ్ఛత సేవలో భాగస్వాములు చేసి, పలు వీధులలో నడక ర్యాలీ నిర్వహించారు. స్వచ్ఛత పై ప్రజలను చైతన్య పరిచారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్లు జి.సీతారామరాజు, పి.నాగేశ్వర రావు, సి.ఎ.ఓ శ్రీమన్నారాయణ తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రజాసంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం



**నందిగామ, సెప్టెంబర్ 24, మేజర్ న్యూస్ :** ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. మండలంలోని పల్లగిరి గ్రామంలో మంగళవారం జరిగిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటై వందరోజులు పూర్తి అయిందన్నారు. ఇంత తక్కువ కాలంలోనే సీఎం చంద్రబాబు అనేక పథకాలను అమలు చేశారన్నారు. ముఖ్యంగా పింఛన్లపెంపు, ఉచిత ఇసుక పాలసీ, ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు, మెగా డిఎస్సీ విడుదల, అన్న క్యాంటీన్ల ప్రారంభం తదితర వాటిని చేపట్టి ఇది చేతల ప్రభుత్వంగా నిరూపణ చేశారని తెలిపారు.వచ్చే దీపావళి నుంచి మహిళలకు ఉచిత గ్యాస్ సిలెండర్ పథకాన్ని అమలు చేయనున్నట్లు చెప్పారు. నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. తిరుపతి శ్రీవారి లడ్డూ ప్రసాదాన్ని కూడా వైఎస్ జగన అపవిత్రం చేశారని మండిపడ్డారు. భక్తుల మనోభావాలను దెబ్బతీసేందుకు గత వైసీపీ ప్రభుత్వం కుట్ర పన్నిందని ఆరోపించారు. వంద రోజుల పాలనలో కూటమి ప్రభుత్వం అన్నివర్గాల ప్రజలకు న్యాయం చేస్తూ సంక్షేమ పథకాలను అందిస్తోంద న్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వీరంకి వీరస్వామి, అధికా రులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# ఇది మంచి మనస్సు ఉన్న ప్రభుత్వం

### ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య




**జగ్గయ్యపేట సెప్టెంబర్ 24 మేజర్ న్యూస్:** చైర్మన్, కౌన్సిలర్స్, అధికారులతో కలిసి ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పాల్గొన్నారు. గడిచిన ఐదేళ్ల వైసీపీ పాలనలో జగన్ మోహన్ రెడ్డి అడ్డుగోలుగా రాష్ట్రాన్ని దోచుకున్నాడని, ప్రశ్నించిన వారిపై దాడులకు తెగబడుతూ రాష్ట్రాన్ని రావణకాష్టంగా మార్చేశారని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ మోహన్ రెడ్డి పరిపాలన ఒక నియంతను తలపించిందని కాబట్టే ఎన్నికల్లో ప్రజలు సరైన గుణపాఠం చెప్పారని అన్నారు. మంగళవారం జగ్గయ్యపేట పట్టణంలో మిట్టగూడెం గర్ల్స్ హై స్కూల్ వద్ద ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో నాయకులు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వ వంద రోజుల పాలనపై ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకుంటూ ప్రత్యేకంగా రూపొందించిన కరపత్రాలు, స్టిక్కర్లు అంటించారు. అనంతరం వంద రోజుల కూటమి పాలనపై ప్రజలు సంతోషంగా ఉన్నారని, వంద రోజుల్లో వందకు మించి మంచి పనులు చేసిన ప్రభుత్వం ఇదేనని ప్రజలే కొనియాడుతున్నారని అన్నారు. నాటి వైసీపీ పాలనలో ధ్వంసమైన వ్యవస్థలను కూటమి ప్రభుత్వం తిరిగి గాడిలో పెట్టే ప్రయత్నం చేస్తుందన్నారు. యువతకు చదువుతోపాటు ఉద్యోగ భరోసా కల్పించేందుకు ఐటీ రంగాన్ని అభివృద్ధి చేస్తామని, రాష్ట్రాన్ని 2047 విజన్ గా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ముందుకు తీసుకెళ్తారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చిత్తశుద్ధితో పనిచేస్తూ ప్రజా నాయకుడిగా, సేవకుడిగా గుర్తింపు పొందారని, అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారని అన్నారు. వాలంటీర్ వ్యవస్థ లేకపోతే పెన్షన్లు ఇవ్వలేరన్న వైసీపీ విష ప్రచారాన్ని పటాపంచలు చేస్తూ నెలలో మొదటి రోజునే 100 శాతం పెన్షన్ల పంపిణీకి శ్రీకారం చుట్టారని అన్నారు. ఇసుకను ఉచితంగా అందించేందుకు నూతన పాలసీ తీసుకురావడం జరిగిందని, నాడు కల్తీ మద్యాన్ని సరఫరా చేసి వందలాది మంది ప్రాణాలను జగన్ రెడ్డి బలితీసుకున్నారని కల్తీ మద్యాన్ని పూర్తిగా అరికట్టామన్నారు. తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం విషయంలో వైసీపీ ప్రభుత్వం ఘోరమైన తప్పుదాన్ని చేసిందని, కమీషన్ల కక్కుర్తితో కల్తీ నెయ్యిని కొనుగోలు చేసి మహా అపరాధాన్ని చేసిందన్నారు. తిరుమల శ్రీవారి ఆలయాన్ని వైసీపీ నాయకులు దోచుకున్నారని, హిందువుల మనోభావాలు దెబ్బతినేలా వ్యవహరించిన వారికి శిక్ష తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాలో చూసి స్పందించిన ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య





**జగ్గయ్యపేట సెప్టెంబర్ 24 మేజర్ న్యూస్:** బాలుడిని హాస్పిటల్‌లో ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య పరిమర్శించారు. బాలుడి వైద్యానికి సహాయం చేయాలని ఎమ్మెల్యే శ్రీరాం అధికారులను ఆదేశించారు. జగ్గయ్యపేట పట్టణంలో ఆర్టీసీ కాలనీలో ఇటీవల వచ్చిన వరదల కారణంగా బాలుడికి కాలు ఇన్ఫెక్షన్ అయి పూర్తిగా తొలగించారు. మరో కాలికి ఇన్ఫెక్షన్ సోకడంతో హాస్పటల్లో వైద్యం చేయించుకోలేని పరిస్థితిలో ఉన్న కుటుంబ సభ్యుల పరిస్థితిని ఆదివారం పలు సామాజిక మాధ్యమాలలో, సోమవారం దినపత్రికలలో వార్తలు రావడం వల్ల స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) బాలుడు కొత్తా బవదిప్ (12)ని విజయవాడ హాస్పటల్లో పరామర్శించారు. బాలుడి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని అక్కడే ఉండి వైద్యులతో మాట్లాడి సీఎం రిలీఫ్ ఫండ్ కు అవసరమైన పేపర్లను అక్కడికక్కడే పూర్తి చేసి సీఎంఓ కార్యాలయానికి పంపించారు. బాలుడి వైద్యానికి అవసరమయ్యే ఖర్చును ప్రభుత్వం భరిస్తుందని ధైర్యంగా ఉండాలని బాలుడి కుటుంబ సభ్యులకు తాతయ్య తెలియజేశారు. ఆశ్చర్యం వ్యక్తం చేసిన ఆస్పటల్ యాజమాన్యం బాలుడి ఆరోగ్యం కోసం సాక్షాత్తు శాసనసభ్యులు రోజు మొత్తం అక్కడే గడిపి బాలుడి ఆరోగ్యం పై తీసుకుంటున్న బాధ్యత పట్ల హాస్పటల్ యాజమాన్యం వారు ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

విచారణ చేసిన అధికారులు దీనిపై స్పందించిన ప్రభుత్వ అధికారులు 24 గంటలు గడవకముందే జిల్లా కలెక్టర్ సృజన, డీఎంహెచ్ఓ సువాసిని ఆదేశాలతో బాలుడి ఇంటి వద్ద, హాస్పటల్లో తమ విచారణ పూర్తి చేశారు. బాలుడి కుటుంబ సభ్యులను ప్రభుత్వపరంగా అన్ని విధాల ఆదుకునేలా చర్యలు తీసుకుంటామని వారు తెలియజేశారు.



## వరద బాధితులు సహాయార్థం రూ.70వేల విరాళం

పామర్రు సెప్టెంబర్ 24 మేజర్ న్యూస్ : ఇటీవల సంభవించిన వరదల కారణంగా నష్టపోయిన వారిని ఆదుకునేందుకుగాను పామర్రు నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన దాతలు 70 వేల రూపాయలు విరాళాలను స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజాకు అందజేశారు. మంగళవారం పామర్రు లోని ఎమ్మెల్యే కార్యాలయంలో పామర్రు మండలం కురుమద్దాలి గ్రామానికి చెందిన డ్వాక్రా సంఘ సభ్యులు 50వేల రూపాయలు నగదును ఎమ్మెల్యేకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డ్వాక్రా మహిళలు, సంఘ నాయకులు పాల్గొన్నారు. అలాగే పెదపారుపూడి మండలం యలమర్రు గ్రామానికి చెందిన సుంకర శ్రీనాథ్ వరద బాధితుల సహాయం కోసమై 20వేల రూపాయలు నగదును ఎమ్మెల్యే కుమార్ రాజాకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫలించిన ఎమ్మెల్యే తాతయ్య కృషి

### బాలుడి వైద్యానికి పది లక్షల మంజూరు చేసిన ప్రభుత్వం



**జగ్గయ్యపేట సెప్టెంబర్ 24 మేజర్ న్యూస్ :** స్థానిక శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య కృషి ఫలించింది. బాలుడి వైద్యానికి ముందస్తు వైద్య ఖర్చులకోసం ప్రభుత్వం 10 లక్షలు మంజూరు చేసింది. పట్టణంలో ఇటీవల వచ్చిన వరదల కారణంగా కొత్త భవదీప్ అనే బాలుడు(12) ఒక కాలు పూర్తిగా తొలగించి రెండో కాలుకు ఇన్ఫెక్షన్ రావడంతో. బాలుడిని సోమవారం హాస్పటల్లో పరామర్శించి వైద్య ఖర్చులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ముందస్తు వైద్య ఖర్చుల నిమిత్తం స్థానిక శాసనసభ్యులు శ్రీరామ్ తాతయ్య చేసిన అభ్యర్థనను. ముఖ్యమంత్రి కార్యాలయం అధికారులు 24 గంటలు గడవకముందే బాలుడు వైద్యానికి 10 లక్షలు మంజూరు చేశారు. దీనిపై స్పందించిన బాలుడి కుటుంబ సభ్యులు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు, స్థానిక శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య. ప్రభుత్వ అధికారులకు, మీడియా వారికి, శాసన సభ్యుల కార్యాలయ సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు.

# స్వచ్ఛత హి సేవ పై అవగాహన కల్పించేందుకు విద్యార్థులకు పోటీలు








**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు స్వచ్ఛత ఈ సేవా కార్యక్రమంలో భాగంగా మంగళవారం భవానిపురంలో సెయింట్ జాన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో, పంట కాలవ రోడ్డులో నారాయణ అప్పర్ ప్రైమరీ హై స్కూల్ లో, పటమట ఎనర్ ఐస్ ఇండియన్ స్ప్రింగ్స్ స్కూల్లో, వివిధ పోటీలు నిర్వహించారు, బెంజ్ సర్కిల్లో ఆంధ్రా లయోలా కాలేజ్ విద్యార్థినీ విద్యార్థులతో ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ నిర్వహించారు విజయవాడ నగరపాలక సంస్థ సిబ్బంది. స్వచతా హి సేవ కార్యక్రమం లో భాగంగా 43 డివిజన్ భవానీపురం సెయింట్ జాన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, సర్కిల్ 3 పరిధిలో ఉన్న ఎన్ఆర్ఐ ఇండియన్ స్ప్రింగ్స్ స్కూల్, పంట కాలవ రోడ్డు వద్ద నారాయణ స్కూల్లో పిల్లలకు సాలిడ్ వేస్ట్ మానేజ్మెంట్(ఎస్ డబ్ల్యూఎం), రెడ్యూస్ రీయూజ్ రిసైకిల్ (ఆర్ఆర్ఆర్), వాయు కాలుష్యం పైన వాస్య రచన పోటీలు,ప్లాస్టిక్ మానేజ్మెంట్ పైన వకృత్వ పోటీలు, పోస్టర్స్ స్లొగన్స్ ప్రెసెంటేషన్, గెలుపొందిన వారికి ప్రథమ ద్వితీయ తృతీయ, కనసోలేషన్ బహుమతులు అందించారు విజయవాడ నగరపాలక సంస్థ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పి.రత్నావళి. ఆంధ్రా లయోలా కాలేజ్ విద్యార్థినీ విద్యార్థుల భాగస్వామ్యంతో బెంజ్ సర్కిల్ వద్ద శ్రమదానం చేయటమే కాకుండా ప్లాస్టిక్ రహిత సమాజం కొరకు వారు ప్రజలకు ర్యాలీ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ నగరపాలక సంస్థ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పి రత్నవలితో పాటు శానిటరీ సూపర్వైజర్ ఓబేస్వరరావు, శానిటరీ సిబ్బంది, పాల్గొన్నారు.







# వరద బాధితులకు ప్రైవేటు పాఠశాలల సంఘం బాసట

## ఏపీపీఎస్ఏ డెమోక్రటిక్ రూ.13.76 లక్షలు ఆర్థిక సహాయం



**నందిగామ, సెప్టెంబర్ 24, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పిలుపునకు స్పందించిన ఎందరో దాతలు వరద బాధితుల్ని ఆదుకునేందుకు ముందుకొస్తున్నారు. మంగళవారం నందిగామ నియోజకవర్గంలోని నందిగామ, చందర్లపాడు, వీరులపాడు, కంచికచర్ల మండలాలకు చెందిన ప్రైవేటు పాఠశాలల సంఘం సీఎంఆర్ఎఫ్ పేరుతో విరాళాల చెక్కును ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యకు అందజేశారు. స్థానిక కాకానీ నగర్ కార్యాలయంలో తంగిరాల సౌమ్యను మర్యాదపూర్వకంగా కలిసి రూ. 13 లక్షల 76వేల రూపాయల చెక్కును అందించారు. విరాళాలు అందించిన దాతలను తంగిరాల సౌమ్య ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కాకతీయ అపోలో విద్యాసంస్థల అధినేత కాపా రవీంద్ర, నందిగామ, చందర్లపాడు, వీరులపాడు, కంచికచర్ల ఏపీపీఎస్ఏ డెమోక్రటిక్ అధ్యక్షులు వై. రమేష్, కార్యదర్శి మొహ్మద్ మస్తాన్, కోశాధికారి కె. కిరణ్ కుమారు సభ్యులు కాపా రవీంద్ర, వీరేష్ కుమార్, వేమూరి పూర్ణేష్, పగిడిపల్లి దేవసహాయం, రత్న వినోద్, సరికొండ అఖిల్, పాములపాటి రాంబాబు, రవి, కె. రాంబాబు, కె. జాహేద బేగం, ఫాతిమా మేరీ, స్వప్న, లక్ష్మీ, నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలంతా ఏకకంఠంతో చెబుతున్న మాట ఇది మంచి ప్రభుత్వం

**విజయవాడ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర టీఎన్టీయూసీ అధ్యక్షులు గొట్టుముక్కల రఘురామరాజు ఆదేశాల మేరకు మంగళవారం తూర్పు నియోజకవర్గం టీఎన్టీయూసీ అధ్యక్షులు రాయవరపు అశోక్ ఆధ్వర్యంలో ఎన్డీఏ కూటమి వంద రోజులు పాలనపై రాష్ట్ర కార్మిక లోకంతో పాటు ప్రజలంతా ఏకకంఠంతో చెబుతున్న మాట ఇది మంచి ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి పాలాభిషేకం చేశారు. ఆటో కార్మికులను ఉద్దేశించి ముఖ్య అతిథులు రాష్ట్ర టీఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి మొకర ఆదిబాబు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డ్రైవర్ కార్మికుల కోసం డ్రైవర్ సాధికార కార్పొరేషన్ డ్రైవర్ కార్మికులకి హెల్త్ ఇన్సూరెన్స్ డ్రైవర్ సాధికార కార్పొరేషన్ ద్వారా ఇవ్వాలని ఆలోచన చంద్ర బాబు చేశారు. గత ప్రభుత్వం వాహన మిత్రకి భిన్నంగా డ్రైవర్ కార్మికులకు సంవత్సరానికి 15000 ఇవ్వాలని చంద్రబాబు ఆలోచన చేశారు. 1999-2004 మధ్యకాలంలో చంద్రన్న బీమా లాగే ఒక బీమా ఉండేది సహజ మరణానికి 35 వేల ఆక్సిడెంట్ మరణానికి 75 వేల రూపాయలు ఇచ్చేవారు. 2014-2019 చంద్రన్న బీమా సహజ మరణం 2 లక్షలు యాక్సిడెంట్ మరణం 5 లక్షలు రూపాయలు ఇచ్చేవారు. 2024-2029 చంద్రన్న భీమా సహజ మరణానికి 5 లక్షలు యాక్సిడెంట్ మరణానికి రూ.10 లక్షలు ఇవ్వాలని ఆలోచన చంద్రబాబు గతంలో చేశారు ఇప్పుడు చేస్తారు అని అన్నారు. విజయవాడ తూర్పు నియోజకవర్గం టీఎన్టీయూసీ అధ్యక్షులు రాయవరపు అశోక్ మాట్లాడుతూ తూర్పు నియోజకవర్గంలో ఆటో స్టాండ్లు బలోపేతం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిస్తూ కార్మికులు స్టాండ్లు బలోపేతానికి గొట్టుముక్కల



రఘురామరాజు, విజయవాడ ఎంపీ కేశినేని శివానంద(చిన్ని), శాసనసభ్యులు గద్దె రామమోహన్ సహకారంతో తూర్పు నియోజకవర్గంలో ఆటో స్టాండ్లు పివిపి ఆటో స్టాండ్, బెంజ్ సర్కిల్ ఆటో స్టాండ్ వారిధి ఆటోస్టాండ్ ఇలా చెప్పుకుంటూ పోతే పెద్ద ఎత్తున నియోజకవర్గంలో ఆటో కార్మికులు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంపై మన నాయకులు పై నమ్మకంతో పెద్ద ఎత్తున ఆటో కార్మికులు టీఎన్టీయూసీలో జాయిన్ అవ్వడం జరిగిందని అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు లింగంగుంట్ల బాలు సెక్రటరీ వడ్డీ గోపాల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కలగంటి కిషోర్ కార్యాలయ కార్యదర్శి పురిమెట్ల దుర్గారావు నందమూరి తారకరామారావు వారధి ఆటో స్టాండ్ ప్రెసిడెంట్ మామిళ్ళ దాసు సెక్రటరీ వేముల శీను సర్వీస్ ఆటో నాయకులు నాని వీర్రాజు కాశి తదితరులు పాల్గొన్నారు

స్వర్ణాంధ్రప్రదేశ్ - 2047 దార్శనిక పత్రం తయారీపై

# సలహాలు, సూచనలు తెలపండి..

జిల్లా కలెక్టర్ డీ కే బాలాజీ



**మచిలీపట్నం మేజర్ న్యూస్:** స్వర్ణాంధ్రప్రదేశ్ - 2047 దార్శనిక పత్రం (విజనరీ డాక్యుమెంట్) తయారీపై ప్రజలు తమ సలహాలు, సూచనలు, అభిప్రాయాలు తెలియజేసి రాష్ట్ర పునర్నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ కోరారు. మంగళవారం ఉదయం ఆయన కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ నుండి ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి స్వర్ణాంధ్రప్రదేశ్ - 2047 దార్శనిక పత్రం (విజనరీ డాక్యుమెంట్) తయారీలో ప్రజలను భాగస్వామ్యం చేయడంపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వర్ణాంధ్రప్రదేశ్ - 2047 లక్ష్యంలో భాగంగా దార్శనిక పత్రం తయారీలో ప్రజలందరినీ భాగస్వామ్యం చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎలాంటి కార్యక్రమాలు చేపట్టాలో ప్రజల సలహాలు, సూచనలు, అభిప్రాయాలు తెలిపే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రత్యేక క్యూఆర్ కోడ్ రూపొందించిందన్నారు. ఈ క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేస్తే ఒక సర్వే ఫారం ఓపెన్ అవుతుందని,అందులో వారి పేరు, ఫోన్ నెంబర్, జిల్లా పేరు నమోదు చేసి, క్రింద అడిగిన 11 ప్రశ్నలకి జవాబులు ఇచ్చి సబ్మిట్ చేస్తే ఈ సర్వేలో పాల్గొన్నందుకు వారికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంతకంతో కూడిన ప్రశంసా పత్రం వస్తుందని, దీనిని డౌన్లోడ్ చేసుకోవచ్చని తెలిపారు.ఈ ప్రక్రియకు సంబంధించిన సమాచారం, క్యూఆర్ కోడ్ ను జిల్లాలోని సచివాలయ సిబ్బంది అందరికీ అందుబాటులో ఉంచాలని, వారి ద్వారా ప్రజలకు అవగాహన కల్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి గణేష్ కృష్ణ తదితరులు కలెక్టర్ తో పాటు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

## కలెక్టర్‌ని కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



మచిలీపట్నం మేజర్ న్యూస్ : జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా నూతనంగా నియమితులైన గొల్లు కృష్ణ మచిలీపట్నంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కృష్ణాజిల్లా కలెక్టర్ డీ కే బాలాజీని, ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ.ఆర్.గంగాధర్ రావుని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అంద జేశారు. కలెక్టర్‌ని కలిసిన వారిలో మచిలీపట్నం నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు అబ్దుల్ మతిన్, పెనమలూరు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు వెలిసెల సుబ్రమణ్యం, పిసిసి సభ్యులు కోకా ఫణిభూషణ్ ఉన్నారు.

## ఆరోగ్యకరమైన సమాజమే ఎన్ఎస్ఎస్ ధ్యేయం




మచిలీపట్నం మేజర్ న్యూస్ : ఆరోగ్యకరమైన సమాజమే ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల లక్ష్యం అని, నిజమైన సమాజ సేవకులు ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు అని కృష్ణా విశ్వవిద్యాలయం రెక్టార్ ఆచార్య ఎంవి బసవేశ్వరరావు పేర్కొన్నారు. ఎన్ ఎస్ ఎస్ విభాగం ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయం లో నిర్వహించిన ఎన్ ఎస్ ఎస్ దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్లాస్టిక్ వినియోగం పెరగడం వలన ప్రకృతిలో సమతుల్యం దెబ్బతింటోందని దాని ఫలితమే ప్రకృతి వైపరీత్యాలు అని ఆందోళన వ్యక్తం చేశారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనర్థాలు గురించి సమాజంలో చైతన్యం తీసుకురావాల్సిన భాధ్యత వాలంటీర్లు పై వుందన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య కె శోభన్ బాబు మాట్లాడుతూ, దైనందిన జీవితంలో చిన్న చిన్న అలవాట్లను మార్చుకోవడం ద్వారా సమాజంలో మార్పుకు నాంది పాలకవచ్చని చెప్పారు. ప్లాస్టిక్ వాటర్ బాటిల్ స్థానంలో స్టీల్, గాజు బాటిల్ తీసుకురావడం అలవాటు చేసుకోవాలని కోరారు. ఎన్ ఎస్ ఎస్ సమన్వయకర్త డా ఎం.శ్రావణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ప్రధాన ఆచార్యులు ఆచార్య ఎన్ ఉష, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ కుమారి, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాంబాబు తదితరులు ప్రసంగించారు. అనంతరం పలు అంశాలపై నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన వారికి ప్రశంసా పత్రాలను అతిథుల చేతులమీదుగా అందచేసారు. ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ అధికారులు డా స్వరూపా,డా రవి, డా సుజయ్, డా కవిత, పిడి గోపి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఆసుపత్రిలో మిషన్ సుహాస కార్యక్రమం




మచిలీపట్నం మేజర్ న్యూస్ : పిల్లల్లో పుట్టకతో గ్రహణం మొర్రి రావడానికి గల కారణాలు గురించి జిల్లా వైద్యాధికారులు తెలిపారు. మచిలీపట్నం గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో గల ఆర్బీఎస్కె సెంటర్‌లో మిషన్ సుహాస కార్యక్రమం నిర్వహించారు. దీని ముఖ్య ఉద్దేశ్యం జిల్లాలో గల గ్రహణం మొర్రి పెదవి లేదా పై కప్పు చీలిక గల పిల్లలకు ఉచితంగా శస్త్ర చికిత్సలు అందించి వారి మోములో కూడా చిరునవ్వును వికసింపజేసేందుకు ప్రభుత్వం కృషిచేస్తుంది. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్యాధికారి డా. గీతాభాయి, ఆర్బీఎస్కె స్టేట్ నోడల్ అధికారి డా.ప్రశాంత్, పిన్నమనేని దంత వైద్య కళాశాల నుంచి ఓరల్ మాక్సిల్లోఫేషియల్ సర్జన్ డా.కోటేశ్వర రావు, డా. శ్రీకాంత్ మాట్లాడుతూ పిల్లల్లో పుట్టకతో గ్రహణం మొర్రి రావడానికి గల కారణాలు, వారి జీవితాలపై చూపించే ప్రభావాలను గురించి వివరించి చెప్పారు. ఈ సమస్యకు శస్త్ర చికిత్స ద్వారా లోపాన్ని సరి చేయవచ్చని తెలియజేసారు.అనంతరం లోపాలు గల పిల్లలను పరీక్షించి శస్త్ర చికిత్స అవసరం అయినవారికి మెరుగైన వైద్యం కోసం సిఫార్సు చేసారు. ఈ కార్యక్రమంలో ఆర్బీయస్కె జిల్లా కార్యక్రమం నిర్వహణ అధికారి డా. హిమబిందు, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ చిన్న పిల్లల వైద్య విభాగాధిపతి డా. గౌరీ, చెవి ముక్కు వైద్య విభాగాధిపతి డా. అనిత, దంత వైద్య విభాగాధిపతి డా.కిరణ్మయి, ఆర్బీఎస్కె వైద్యాధికారులు డా.శ్వేత, డా.శ్రీజ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# కస్తాల అపర్ణ తల్లిదండ్రుల మనోవేదన తీర్చలేనిది

**వారి కుటుంబానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది**

**ప్రభుత్వం తరపున ఐదు లక్షల ఎక్స్ గ్రేషియా**

**ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**





నందిగామ, సెప్టెంబర్ 24, మేజర్ న్యూస్: చందర్లపాడు మండలం ముప్పాళ్ళ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న కస్తాల అపర్ణ అకాల మరణం దిగ్భ్రాంతికి గురి చేసిందని వారి తల్లిదండ్రుల మనోవేదన తీర్చలేనిదని నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. మంగళవారం నందిగామ మార్చురి వద్ద అపర్ణ భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కొద్ది రోజులుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ, అకాల మరణం చెందిన అపర్ణ పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కుమార్తె మరణం పట్ల తీవ్ర మనోవేదన చెందుతున్న వారి తల్లిదండ్రులను స్వయంగా కలిసి మనోధైర్యం చెప్పారు. కూటమి ప్రభుత్వం ఎల్లవేళలా వారి కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. సదరు విషయాన్ని మంత్రి నారా లోకేష్ కి, సోషల్ వెల్ఫేర్ మంత్రి దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని తెలిపారు. వారి కుటుంబంలో ఉన్న పిల్లలకు అంబేద్కర్ గురుకులంలో చదివించే బాధ్యత తీసుకుంటామని, గ్రామ వార్డు సచివాలయాలలో కుటుంబ సభ్యులు ఒకరికి ఉపాధి అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు. స్థానిక నేతలతో కలిసి 5 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా అపర్ణ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రవీంద్ర, ఏసీపీ రవికిరణ్, వివిధ హోదాలో ఉన్న టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వంద రోజుల్లోనే ఎన్నో హామీలు అమలు చేశాం



పామర్రు సెప్టెంబర్ 24 మేజర్ న్యూస్ : రాష్ట్రంలో ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఎన్నో హామీలు నెరవేర్చామని పామర్రు శాసనసభ్యుడు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంగళవారం పమిడిముక్కల మండలం వీరంకిలాకు లో జరిగిన సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుమార్ రాజా మాట్లాడుతూ ఎన్నికల ముందు చేసిన హామీలను ప్రణాళిక బద్ధంగా నెరవేరుస్తున్నామని, మిగిలిన హామీలను కూడా త్వరలో నెరవేర్చబోతున్నామని అన్నారు. పింఛన్లు పెంచుతామని ఇచ్చిన హామీని అధికారంలోనికి వచ్చిన నెలలోనే పెంచి అందజేశామని, అలాగే అభివృద్ధి పనులను కూడా చేపట్టామన్నారు. గ్రామాలలో అందరూ సంఘటితంగా ఉండి సమస్యలు పరిష్కరించుకోవాలని ఆయన కోరారు. ఎటువంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకురావాలని వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముళ్ళపూడి సుజాత, ఎండిఓ విఠల్ పాల్, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు రాజులపాటి శ్రీనివాసరావు, జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జి తాడిశెట్టి నరేష్ లతో పాటు తెలుగుదేశం, జనసేన పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## హిందువుల సహనాన్ని పరీక్షించవద్దు

కృత్తివెన్ను సెప్టెంబర్ 24 మేజర్ న్యూస్ : పెదన వినాయకుడి మండపం వద్ద జరిగిన వివాదంపై బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని కృత్తివెన్ను మండల విశ్వ హిందూ పరిషత్ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. మంగళవారం కృత్తివెన్ను తహసిల్దార్ కి అర్జీ సమర్పించారు. అనంతరం మానవహారం చేపట్టి తమ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు సంఘ నాయకులు మాట్లాడుతూ వినాయకుడి మండపం వద్ద ముస్లిం యువకులు చేసిన అరాచకాలపై వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. పరమత సహనం కోరుకునే వాడే హిందువుడని అలాంటి హిందూ మతాన్ని అగౌరపరిచే విధంగా ఎవరు ప్రవర్తించిన ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈనెల 15న జరిగిన గొడవలో ప్రధాన ముద్దాయిలు అయిన చోటు, ఆరిఫ్ లను వెంటనే అరెస్ట్ చేయాలని కోరారు. దేశంలో 20 శాతం ఉన్న మైనారిటీలు 80 శాతం ఉన్న హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ప్రవర్తించడం విడ్డూరంగా ఉందన్నారు. మీ మతాన్ని మీరు గౌరవించుకున్న విధంగానే ఎదుటి వారి మతాలను గౌరవించాలి తప్ప హేళన చేయకూడదని హితువుపలికారు. సుమారు 600 మంది ముస్లిం యువకులను సమకూర్చి అల్లర్లు సృష్టించేందుకు ప్రయత్నం చేశారని దీని వెనక ఉగ్ర చర్య ఉండే అవకాశాలు ఉన్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని కాబట్టి అధికారులు సమగ్ర దర్యాప్తు చేపట్టి దోషులను కఠినంగా శిక్షించాలని లేనిపక్షంలో హిందువులంతా ఏకమై నిరసన తెలియజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కృత్తివెన్ను మండల హిందూ ఐక్యవేదిక ప్రతినిధులు మండల గ్రామాల నుండి పలువురు భక్తులు పాల్గొన్నారు.



## రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

పామర్రు సెప్టెంబర్ 24 మేజర్ న్యూస్ : రైతుల సంక్షేమానికి తమ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు రైతు పక్షపాత ప్రభుత్వంగా పనిచేస్తామని పామర్రు శాసనసభ్యుడు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. పామర్రు నియోజకవర్గ పరిధిలోని పమిడిముక్కల మండలం గుర్రాలంక, కపిలేశ్వరపురం గ్రామంలో వ్యవసాయ శాఖ, అనుబంధ విభాగాల ఆధ్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కుమార్ రాజా మాట్లాడుతూ తమ కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన వెంటనే రైతులకు సంబంధించి పలు కీలక నిర్ణయాలను తీసుకుందన్నారు. గత ప్రభుత్వంలో ధాన్యానికి ఉన్న బకాయిలను కూడా చెల్లించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో కాలువలు మరమ్మతులకు నోచుపోకపోవడం, రైతులకు సకాలంలో ధాన్యం నగదు చెల్లించకపోవడం వంటి అంశాలు రైతులను తీవ్ర మనోవేదనకు గురి చేశాయన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోనికి రాగానే రైతుల ధాన్యం బకాయిలను చెల్లించామని, కాల్వల మరమ్మతులకు కూడా తగు ప్రణాళికను సిద్ధం చేస్తున్నామని తెలిపారు. రానున్న కాలంలో వ్యవసాయం లాభసాటిగా సాగేలా చూడటమే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఉయ్యూరు చెరుకు పరిశోధన స్థానం కీటక శాస్త్ర విభాగం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ సుధారాణి వరి పొలాలను రైతులతో కలిసి పరిశీలించి ప్రస్తుత పరిస్థితుల్లో చీడపీడల నుండి తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎస్.గణేష్ రెడ్డి, వ్యవసాయ అనుబంధ విభాగాల అధికారులు, పలువురు రైతులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమానికి, ప్రజారోగ్యానికి కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుంది



## గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

**గన్నవరం, సెప్టెంబర్ 24, మేజర్ న్యూస్ :** రైతు నుంచి ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోపు వారి ఖాతాలకు సొమ్ము జమ చేసే విధంగా కూటమి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోందని గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావ్ పేర్కొన్నారు. రైతు పండించిన ప్రతి గింజా కొనుగోలు చేసే విధంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ప్రజారోగ్యాన్ని కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని వెల్లడించారు. మంగళవారం గన్నవరం లో రూ.8.75 లక్షల మేర నిధులతో నూతనంగా నిర్మించిన గ్రామీణ ఆరోగ్య కేంద్ర భవనాన్ని, రూ.23.94 లక్షల రూపాయలు మేర నిధులతో నిర్మించిన రైతు సేవా కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతుకు అవసరమైన ఎరువులు, విత్తనాలు సకాలంలో అందించడానికి రైతు సేవా కేంద్రాలు ఉపయోగపడతాయన్నారు. రైతులకు మేలు చేసే కార్యక్రమాలను కూటమి ప్రభుత్వం చేస్తుందని అన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతుల సమస్యలన్నీ పరిష్కరించ బడతాయన్నారు.

నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులతో పాటు వ్యవసాయం సాగులో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఈ కేంద్రాలు ద్వారా అందిస్తున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు విద్యకు, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని వెల్లడించారు. ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు మంచి వైద్యం అందిస్తామని చెప్పారు. గత ప్రభుత్వం ప్రజారోగ్యాన్ని గాలికొదిలేసిందని ఆరోగ్య శ్రీ బకాయిలు చెల్లించకుండా ఆరోగ్య శ్రీ ని నిర్వీర్యం చేసిందని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ప్రజారోగ్యానికి ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జాస్తి వెంకటేశ్వర రావు, టీడీపీ నేతలు సులోచన రాణి, దొంతు చిన్నా, సత్యం, నాని, కె. సుధీర్, తులసి, నాగేంద్ర మణి, జన సేన నేత చిమటా రవి వర్మ, బీజేపీ నేత చందు.. నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పోలీసులపై దాడి చేయడం మంచి పద్ధతి కాదు

### నిందితులను కఠినంగా శిక్షించాలి

### సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్ బాబు

**చల్లపల్లి మేజర్ న్యూస్ :** ఇసుక అక్రమ రవాణాను అడ్డుకునేందుకు వెళ్లిన పోలీసులపై అక్రమార్కులు దాడి చేయడం మంచి పద్ధతి కాదని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్ బాబు పేర్కొన్నారు. మంగళవారం చల్లపల్లి లోని చంద్ర రాజేశ్వరరావు వికాసకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో అయన మాట్లాడుతూ ఆదివారం రాత్రి నిమ్మగడ్డ లో అక్రమ ఇసుక తరలిస్తున్నారనే సమాచారంతో అడ్డు కోవడానికి వెళ్లిన పోలీస్ అధికారులపై అక్రమార్కులు దాడికి దిగడం క్షమించరాని నేరమన్నారు. ఇలాంటి దాడులకు పాల్పడిన వారిని చట్టపరంగా కఠినంగా శిక్షించాలన్నారు. అక్రమార్కుల చర్యలపై అధికారులు కఠినంగా స్పందించకుంటే మరింతగా చెలరేగిపోయే అవకాశముందన్నారు. ఓల్టా చట్టాన్ని అధికారులు కఠినంగా అమలు చేయాలన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి, స్థానిక శాసన సభ్యులు పదే, పదే చెబుతున్నప్పటికి ఇసుకసూరులు పెడ చెవున పెడుతున్నారన్నారు. ఘటన జరిగిన మరుసటి రోజునుండే యద్ద బళ్ళ ద్వారా ఇసుక తరలిస్తున్నరన్నారు. గత ప్రభుత్వం లో అక్రమ ఇసుక రవాణా ను అడ్డుకునేందుకు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు చేశామని గుర్తు చేసారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పెనమత్స రాజా రత్నం, నాగమల్లి, సిద్దాబత్తుల వాసు పాల్గొన్నారు.

## 2000 నోటు పుస్తకాలు, పెన్నులు వితరణ



**నందిగామ, సెప్టెంబర్ 24, మేజర్ న్యూస్:** మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వైఎస్ఆర్ కాలనీలో విద్యార్థుల పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాలు వరద ముంపునకు గురయ్యాయి. విద్యార్థుల పరిస్థితిని నందిగామ ప్రాంత వాసి ఉపాధ్యాయుడు కే నెహ్రూ గమనించి అర్హం గ్రూప్ శీతల్ జైన్ దృష్టికి తీసుకెళ్లగా అర్హం గ్రూప్ విజయవాడ షా సమరత్ మల్ అండ్ కో దాతల సహాయంతో పాఠశాలలోని విద్యార్థులకు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు 2000 నోటు పుస్తకాలు పెన్నులు వితరణగా అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ముగిసిన గన్నవరం పాఠశాల క్రీడా సమాఖ్య పోటీలు



**గన్నవరం, సెప్టెంబర్ 24, మేజర్ న్యూస్ :** గత రెండు రోజులుగా గన్నవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో జరుగుతున్న ఎస్ జి ఎఫ్ బాల, బాలికల మండల స్థాయి క్రీడా పోటీలు మంగళవారం ముగిసినట్లుగా గన్నవరం మండల, నియోజకవర్గ ఇన్చార్జ్ చెక్కిరాల చంద్రశేఖర్ తెలియజేశారు. గన్నవరం ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీంద్ర భవాని, గొల్లనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొల్లి సత్య జగదీశ్వర రావు, సూరంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సింగ్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల క్రీడా సమాఖ్య నియోజకవర్గ ఇంచార్జ్ చందు మాట్లాడుతూ ఇక్కడ ఎంపికైన విద్యార్థులు సెప్టెంబర్ 27న జరగబోవు నియోజకవర్గ పోటీలలో పాల్గొంటారని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు వెంకటేశ్వర రావు, లక్ష్మణరావు, నాగరాజు, కె.వి.రామారావు, మీరా సాహెబ్, బాలకృష్ణ, కృష్ణప్రియ, విజయ కుమారి, గీత, శాంతి కిరణ్, శ్రీదేవి పాల్గొన్నారు.

## ఆర్టీసీ చైర్మన్‌గా కొనకళ్ళ నియామకంపై పిన్నెంటి హర్షం



**కృత్తివెన్ను సెప్టెంబర్ 24 మేజర్ న్యూస్ :** పార్టీకి విధేయులైన వారికి ఇలాంటి పదవులు దక్కుతాయని తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పిన్నెంటి రత్తయ్య అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 2024 ఎన్నికల్లో మచిలీపట్నం పార్లమెంటు సీటు జనసేన పార్టీ కి కేటాయించడంతో కొనకళ్ళ నారాయణ రావును ఎంపీ సీటు త్యాగం చేయాల్సి వచ్చింది. దీంతో కొనకళ్ళ పార్టీ అధిష్టానానికి విధేయుడిగా ఉండిపోవడంతో ఈరోజు ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్‌గా నియమితులు కావడం ఆనందంగా ఉందన్నారు. ప్రస్తుతం ఆయన తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన ప్రతి ఒక్కరికి అధిష్టానం మంచి గుర్తింపునిచ్చి సన్మానిస్తుందనటానికి ఇది నిదర్శనం అన్నారు. ప్రతి కార్యకర్తకు తెలుగుదేశం పార్టీలో గౌరవం దక్కుతుందని పేర్కొన్నారు. గత ఎన్నికల్లో జిల్లా వ్యాప్తంగా సునామి సృష్టించి వైసీపీని మట్టికరిపించేలా కొనకళ్ళ విశేషమైన కృషి చేశారని ఆయనకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. కొనకళ్ళ నారాయణరావు కు ఆర్టీసీ చైర్మన్ పదవి దక్కడంతో మండలంలోని నాయకులు బస్వాని బంగారాజు, కర్రింశెట్టి చిన్నారి, బొర్రా ఏడు కొండలు, సూరగాని బ్రహ్మం,బొల్ల అబద్దం, సౌనా రాంబాబు, దాసరి బాలఏసు, అమృతాల రాజు, కొప్పర్తి రంగారావు, బత్తుల పూర్ణా,, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## పుట్టినరోజు సందర్భంగా ముమ్మనేని సేవలు

**చల్లపల్లి మేజర్ న్యూస్ :** పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించటం అభినందనీయమని చల్లపల్లి సీఐ కే.ఈశ్వరరావు అన్నారు. చల్లపల్లి ఉప సర్పంచ్ ముమ్మనేని నాని తన పుట్టినరోజు సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. బిటెక్ విద్యార్థి జన్ను వరుణ్ కుమార్ కు డెల్ ల్యాప్ టాప్ కంప్యూటర్‌ను విద్యార్థి తండ్రి నాంచారయ్య కు సీఐ ఈశ్వరరావు చేతులమీదుగా అందించారు. బిటెక్ విద్యార్థిని నిహారికకు చదువు నిమిత్తం రూ.10వేలను తండ్రి పిన్నిగంటి రవికి ఎస్ఐ పివిఎస్ సుబ్రహ్మణ్యం చేతులమీదుగా అందచేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు అంబటి భువనేశ్వరరావు, టీడీపీ నేతలు జన్ను సాంబయ్య, షణ్ముఖ పాండురంగారావు, బత్తుల ప్రసాద్, బెల్లంకొండ పోతురాజు, జన్ను వినయ్, పరిసే రాంబాబు, తెలుగుయువత నేత మోర్ల శివ, వ్యాపారవేత్త షేక్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబును కలిసిన రావెళ్ల

### వరద బాధితులకు లక్ష విరాళం అందచేత



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మంగళాపురం గ్రామానికి చెందిన రావెళ్ల ఫౌండేషన్ చైర్మన్ రావెళ్ళ ఉదయ్ కుమార్ సీఎం చంద్రబాబును కలిసి వరద బాధితుల సహాయార్ధం లక్ష రూపాయల చెక్ అందచేసారు. ఈ సందర్భంగా రావెళ్ళ ఫౌండేషన్ తరుపున వారు చేస్తున్న వివిధ కార్యక్రమాలు సీఎం కి వివరించగా వారి సేవల్ని సి ఎం చంద్రబాబు మెచ్చుకున్నారు. కార్యక్రమంలో కిలారు సోమశేఖర్, బత్తిన రాజేష్ బాబు, కాకర్లపూరి తేజా రాజు పాల్గొన్నారు.

## సచివాలయ ఉద్యోగస్తుల పని ఒత్తిడిని తగ్గించండి



**పెడన, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని సచివాలయ ఉద్యోగస్తులు పెడన ఎంపీడీఓ కు వినతి పత్రం అందించారు. ఇందులో భాగంగా ప్రతినెల ఒకటో తారీకున ప్రతి ఇంటింటికి వెళ్లి పెన్షన్ ఇవ్వడం లో సరైన గైడ్లెన్స్ లేకుండా ఉదాహరణకు 1 తేదీ నుంచి 5 తేదీ వరకు పెన్షన్ ఇవ్వాలి అనే నియమిత గైడ్లెన్స్ లేకపోవడం వలన ప్రతి నెల ఒకటో తేదీలోనే పెన్షన్ కార్యక్రమం 90 శాతం పూర్తి చేయాలి అని ప్రభుత్వాలు ఆదేశాలు జారీ చేయడంతో గత్యంతరం లేక ఒకటో తారీకు తెల్లవారు జామునే నాలుగు గంటల కు మేల్కొని పెన్షన్ కార్యక్రమాన్ని ప్రారంభించ దానికి పొరుగూరు నుండి రావడానికి అనేక ఇబ్బందులకు గురవుతున్నామని సచివాలయ ఉద్యోగస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలలో టాయిలెట్స్ ఫోటోలు తీసి ఐ ఎం ఎం ఎస్ యాప్ ద్వారా అప్లోడ్ చేసే పనిని కూడా వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ కి అప్పగించడంతో పని ఒత్తిడి పెరుగుతుంది అంటూ వారు తెలియజేశారు. పని ఒత్తిడి పెంచి సచివాలయంలోని పనులు 100 శాతం పూర్తి చేయమనడం సరికాదని సచివాలయ ఉద్యోగస్తులు ఆవేదన చెందుతున్నారు. ఈ విషయంపై పెడన ఎంపీడీఓ కు వినతి పత్రం అందించి, మా యొక్క సమస్యను పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి మా న్యాయం చేయమని సచివాలయ ఉద్యోగస్తులు కోరుతున్నారు. దీనిపై ఎంపీడీవో సానుకూలంగా స్పందించారని తెలిపారు.

# గిరిజన సంక్షేమ పథకాలను యధావిధిగా కొనసాగించాలి






**విజయవాడ, సెప్టెంబర్ 24, మేజర్ న్యూస్ :** ఆంధ్ర రాష్ట్రంలో గత ప్రభుత్వంలో రద్దయిన గిరిజన సంక్షేమ పథకాలను కొనసాగించాలని గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయం ముందు ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ ట్రైబల్ ప్రజా సమైక్య ఆధ్వర్యంలో శాంతియుత నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్(టి ఎస్ ఎఫ్) జాతీయ అధ్యక్షులు అక్కులప్ప నాయక్. రాష్ట్ర అధ్యక్షులు రాగిరి చంద్రప్ప. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూడవతు విష్ణు నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రవీంద్ర నాయక్ మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వంలో గిరిజన సంక్షేమం కుంటుపడింది. రాష్ట్రవ్యాప్తంగా హాస్టల్ కన్వర్టెడ్ గిరిజన గురుకుల పాఠశాలలకు సొంతభవనాలు లేకపోవడంతో విద్యార్థులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. గిరిజన గురుకుల పాఠశాలలో పిజిటి ఉపాధ్యాయులు నియమించకపోవడంతో గిరిజన విద్యార్థులకు విద్య అందనంత దూరంలో ఉంది. గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఏఎన్ఎం లేకపోవడంతో విద్యార్థులు అనారోగ్యంతో చాలామంది చనిపోవడం జరుగుతుంది. గిరిజన ఆశ్రమ గురుకుల పాఠశాలలో బోధన, బోధ నేతర ఉద్యోగాలు భర్తీ చేయాలని, గిరిజన సంక్షేమ శాఖకు రెగ్యులర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ నియమించాలని, నామినేటెడ్ పోస్టుల భర్తీలో గిరిజనులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి జిల్లాలో స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలని, ఎస్టి బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేయాలని, ప్రతి నియోజకవర్గంలో గిరిజన సంక్షేమ గురుకులపాఠశాలలు ఏర్పాటు చేయాలని, గిరిజన గ్రామాలకు ప్రత్యేక నిధులు కేటాయించి గ్రామాలను అభివృద్ధి చేయాలని, మద్యం దుకాణల కేటాయింపుల్లో గిరిజనులకు రిజర్వేషన్లు కల్పించాలని, గిరిజన ఆశ్రమ, గురుకుల, పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ఈ శాంతియుత ధర్నా కార్యక్రమం అనంతరం గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ ఐఏఎస్ సదా భార్గవికి వినతి పత్రం అందించి వివరాలు తెలియజేయగా వారు సానుకూలంగా స్పందించారని రేపు సీఎంతో జరగబోయే సమావేశంలో ఈ సమస్యలు మొత్తాన్ని వారి దృష్టికి తీసుకువెళ్తానని మాట ఇచ్చినట్లు రాష్ట్ర నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి పల్లాల రాజకుమార్ రెడ్డి. రాష్ట్ర ఉపాధ్యక్షులు రామరాజు, జాతీయ నాయకులు వెంకటేశ్వర్లు నాయక్, ఉత్తరాంధ్ర జిల్లాల అధ్యక్షుడు జాన్ వెస్లీ, వివిధ జిల్లాల నాయకులు మస్తాన్ నాయక్, కిషోర్ నాయక్, ఏడుకొండల నాయక్, మూడవతురంగరాజు నాయక్, వెంకటేష్, సంతోష్, రాజశేఖర్ నాయక్, రఘునాయక్, మల్లేష్ నాయక్, వినోద్ నాయక్, లోక్య నాయక్, వెంకటరమణ నాయక్ తదితరులు ధర్నాలో పాల్గొన్నారు.

# ప్రజలు తమ అభిప్రాయలను పంచుకోవచ్చు

## స్వర్ణాంధ్ర @ 2047 విజన్ డాక్యుమెంట్ రూపకల్పన పాల్గొనవచ్చు : బిల్డింగ్ ఇన్స్పెక్టర్, (టీపీఎస్) వసీం బేగ్





**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ఆదేశాల మేరకు సచివాలయం 51, అయ్యప్పనగర్, వార్డు 12లో వార్డు సభ నిర్వహించారు. ఈ సమావేశంలో 100 రోజుల ప్రభుత్వ కార్యకలాపాలపై చర్చించారు. "ఇది మంచి ప్రభుత్వం" ప్రచారం, విజన్ స్వర్ణాంధ్ర ఏ2047 గురించి ప్రజలకు తెలియజేసారు. 2047 విజన్ సాధనకు కీలక అంశాలపై చర్చించారు. ఈ బిల్డింగ్ ఇన్స్పెక్టర్, (టీపీఎస్) వసీం బేగ్ మాట్లాడుతూ స్వర్ణాంధ్రఏ2047 విజన్ డాక్యుమెంట్ రూపకల్పనకు సంబంధించి ప్రజలతో పాటు వివిధ భాగస్వామ్య పక్షాల నుంచి సూచనలు, సలహాలు, స్పందనను తీసుకోవడం జరుగుతోందన్నారు. క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి అక్టోబర్ 5వ తేదీ వరకు ప్రజలు తమ ఫీడ్‌బ్యాక్‌ను అందించాలని సూచించారు. స్మార్ట్ ఫోన్ నుండి క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి తమ అభిప్రాయాలు పంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ పి.సాయిబాబు, డివిజన్ అధ్యక్షులు ఎస్.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కోడూరులో ఇది మంచి ప్రభుత్వం

## వందరోజుల పాలన గురించి ప్రజలకు గురించిన జనసేన నేతలు



**కోడూరు, మేజర్ న్యూస్ :** సంక్షోభంలోనూ సంక్షేమం అందించి అభివృద్ధి కి రెక్కల తొడిగి మొదటి వంద రోజుల్లోనే ఇది మంచి ప్రభుత్వం అని ప్రజల చేత అనిపించుకుంటుంది కూటమి ప్రభుత్వం అని మండల జనసేన పార్టీ అధ్యక్షులు మరే గంగయ్య అన్నారు. మంగళవారం నాడు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా కోడూరులోని పలు వార్డుల్లో స్థానిక సచివాలయ ఉద్యోగులు తో కలిసి జనసేన నేతలు పాల్గొన్నారు. ప్రతి ఇంటి వద్దకు వెళ్లి వంద రోజుల్లో అమలు చేసిన పథకాల ప్రజలకు వివరించారు. మెగా డీఎస్సీ, ఒకేసారి వెయ్యి రూపాయల పెన్షన్ పెంచడం, 1674 కోట్ల ధాన్యం బకాయిలను చెల్లించి అన్నదాతను ఆదుకున్నారని, స్థానిక సంస్థలకు 1452 కోట్లు ఇచ్చి పంచాయతీలకు ప్రాణం పోసారని, పేదల కోసం రాష్ట్ర వ్యాప్తంగా కేవలం ఐదు రూపాయలు తోనే 175 అన్న క్యాంటీన్ లను పున ప్రారంభించడం, రైతులకు నిద్ర లేకుండా చేసిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ ను రద్దు చేయడం వంటి ఎన్నో కార్యక్రమాలను కూటమి ప్రభుత్వం ఈ వంద వంద రోజుల్లో అమలు చేసిందని ఆ పార్టీ నేతలు తెలిపారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయతీలకు మంచి రోజులను తీసుకువస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొండవీటి సునీత, కోడూరు టౌన్ పార్టీ అధ్యక్షులు కోట రాంబాబు, మాజీ నీటి సంఘాల చైర్మన్ పూత బోయన సీతారత్న సాయిబాబు, మాజీ డిసి వైస్ చైర్మన్ కాగిత రామారావు, కోట ప్రసాద్,పెద్ది వెంకట్ తోపాటు సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.



## సీఎం సహాయ నిధి మంజూరు చేయించిన ఎమ్మెల్యే



**జగ్గయ్యపేట సెప్టెంబర్ 24 మేజర్ న్యూస్ :** జగ్గయ్యపేట పట్టణం తొర్రగుంటపాలెంనకు చెందిన తాళ్లూరి గోపాల కృష్ణకు ఇటీవల యాక్సిడెంట్ అయి హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్యని ఆశ్రయించగా సీఎం సహాయనిధి నుండి ఎల్ఓసి ద్వారా 7 లక్షల రూపాయలను మంజూరు చేయించారు. జగ్గయ్యపేట పట్టణం డాంగే నగర్ కు చెందిన. షేక్ రంజాన్ కుమారుడు షేక్ జాఫర్‌కు అనారోగ్యం కారణంగా ఆంధ్ర హాస్పటల్లో జాయిన్ అవ్వగా వారు కడు పేదరికంలో ఉండటంతో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్యకి తెలపగా వారు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఎల్ఓసి ద్వారా 2 లక్షల రూపాయలు మంజూరు చేయించారని తెలిపారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే రాజగోపాల్ తాతయ్యకి కృతజ్ఞతలు తెలిపారు.

## చల్లపల్లిలో అంబరాన్నంటిన ముమ్మనేని నాని పుట్టిన రోజు వేడుకలు



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** చల్ల పల్లి ఉప సర్పంచ్ ముమ్మనేని నాని పుట్టినరోజు వేడుకలు మంగళవారం రాత్రి చల్లపల్లిలో అంబరాన్నంటేలా సాగాయి. నాని కుమారుడు సన్నీ ఆధ్వర్యంలో వేడుకలు భారీగా జరిగాయి. చల్లపల్లిలో ఇస్లాంనగర్, సంత బజారు సెంటరు, ప్రధాన సెంటరుతో పాటు పలుచోట్ల యువకులు పుట్టినరోజు వేడుకలు చేశారు. ప్రధాన సెంటర్లో జరిగిన వేడుకల్లో భారీ గజమాలను క్రేన్ సహాయంతో వేశారు. ఆయా కార్యక్రమాల్లో పుట్టినరోజు కేక్‌లను నాని కట్ చేశారు. టీడీపీ నేతలు, తెలుగు యువత, ముస్లిం యువత, వివిధ వర్గాల ప్రముఖులు ఈ వేడుకల్లో పాల్గొని ముమ్మనేనికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియచేసి సత్కరించారు. ఈ సందర్భంగా బాణా సంచాతో హోరెత్తించారు.

## జిల్లా గిరిజన సంక్షేమశాఖ అధికారిగా ఫణి ధూర్జటి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** నూతన జిల్లా గిరిజన సంక్షేమశాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టిన ఫణి ధూర్జటి మంగళవారం కలెక్టరేట్లోని ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీని మర్యాద పూర్వకంగా కలిశారు. ఇటీవల జరిగిన బదిలీలో భాగంగా బాపట్ల జిల్లా నుంచి కృష్ణాజిల్లాకి ఫణి ధూర్జటి బదిలీపై వచ్చారు.

విలేకరులు కావలెను
సూర్య దినపత్రిక నందు
కంచికచర్ల, చందర్లపాడు, ఇబ్రహీంపట్నం, వీరులపాడు మండలాల్లో పని చేయుటకు విలేకరులు కావలెను.
ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999